ప్రజాశక్తి
ఆదివారం 18 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అవినీతి, నిర్లక్ష్యంపై ధ్వజం

వాదులాడుకుంటున్న టిడిపి, వైసిపి కౌన్సిలర్లు, అధ్యక్ష స్థానంలో మేయర్ మనోహర్‌నాయుడు

- వాడివేడిగా గుంటూరు కౌన్సిల్
- టిడిపి, వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వావాదం
- యూసిలు ఇవ్వకపోవడం వల్లే ఇబంది : కెఎస్ లక్ష్మణరావు
- సమావేశం నేటికి వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన శనివారం వాడీవేడిగా జరిగిన గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం అసంపూర్తిగా ముగిసింది. ఎజెండాలోని 50 అంశాలపై చర్చ జరగ్గా మరో 27 అంశాలను పెండింగ్‌లో ఉంచి సమావేశాన్ని తిరిగి మంగళవారానికి వాయిదా వేశారు. సభ్యులు ప్రతిపాదించిన 150 ప్రతిపాదనలు, 11 ప్రియాంబుల్స్‌పై మంగళవారం చర్చించనున్నారు. నగరంలో తాగునీటి ఎద్దడి, హోర్డింగ్‌ల ద్వారా తగినంత ఆదాయం రాకపోవడంపై అధికారులకు, కార్పొరేటర్లకు మధ్య కూడా వాగ్వాదాదం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు నగరంలో తాగునీటి అంశాన్ని ప్రస్తావించారు. ఈ అంశంపై అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. తాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, నశీర్ అహ్మద్ పలువురు కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ గోరంట్ల కొండపై రిజర్వాయర్ నిర్మాణంలో ఎందుకు జాప్యమవుతోంది. సమగ్ర రక్షిత నీటి పథకం పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులను ఎందుకు తెప్పించుకోలేకపోతున్నారు? ఈపథకం పూర్తి చేయడానికి జరుగుతున్న జాప్యంకు కారణం ఎమిటీ? కాంట్రాక్టర్లుకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయి. ఈ పనులను ఎప్పుడు పూర్తి చేస్తారు? శివారు ప్రాంతాలకు, వీలీన గ్రామాలకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కరిస్తారని అధికారులను నిలదీశారు.

మీరు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్లే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదన్నారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని ఎమ్మెల్యేలు కోరారు. గుంటూరు లో శాశ్వత ప్రాతిపదికన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరొకటి కట్టాలని ఎమ్మెల్యే రామాంజనేయులు కోరారు. కొంత కాలంగా కాలయాపన మినహా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడం లేదని కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. ఈ అంశంపై

2లో

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

మురుగునీరు కలుస్తున్న చెరువు

తాగునీరు మురుగుమయం

- పలకలూరు చెరువులోకి అపార్టుమెంట్ల మురుగునీరు
- శివారు ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేక ఇక్కట్లు

ప్రజాశక్తి-గుంటూరు

నగరం విస్తరిస్తుంటే అభివృద్ధి చెందుతుంది.. అనే అనందం శివారు ప్రాంత ప్రజలకు ఎన్నో రోజులు నిలవట్లేదు. అదే అభివృద్ధి అక్కడి ప్రజల జీవనానికి ఆటంకంగా మారుతోంది. ప్రస్తుతం గుంటూరు నగరం శివారు ప్రాంతాల్లో వెలుస్తున్న కొన్ని బహుళ అంతస్తుల భవనాలతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆ భవనాల నుండి విడుదలయ్యే మురుగును ప్రధాన డ్రెయినేజీల్లోకి కాకుండా దూరంగా ఉన్న ఖాళీ స్థలాల్లోకి, చెరువుల్లోకి మళ్లిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం మొత్తం దుర్గంధం వ్యాపిస్తోంది. ఈ క్రమంలో అనేక తాగునీటి చెరువులు కూడా మురుగుమయం అవుతున్నాయి.

ఎన్నో ఏళ్లుగా పలకలూరు నుండి విజ్ఞాన్ మధ్య ఉన్న వివిధ కాలనీల ప్రజలకు నీటి సౌకర్యం అందిస్తున్న అక్కడి చెరువులోకి ఇప్పుడు వివిధ సంస్థలకు చెందిన బహుళ అంతస్తుల భవనాల నుండి మురుగును మళ్లించారు. పలకలూరు రోడ్డును ఆనుకొని నివశిస్తున్న ప్రజలు ఆ చెరువు నుండి బోర్లు ద్వారా తాగునీటిని

2లో

వైద్యుల ఆగ్రహం

వార్తలు లోపలి పేజీల్లో

గుంటూరులో నిరసన ప్రదర్శన

కలకత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం ఘటనలో దోషులను వెంటనే శిక్షించాలని మంగళగిరిలోని ఎయిమ్స్ ఆవరణలో శనివారం జరిగిన నిరసన ప్రదర్శనలో రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

తెనాలి సబ్ కలెక్టర్ బదిలీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్ జైన్ బదిలీ అయ్యారు. ఆయన్ను పాడేరు సబ్ కలెక్టర్‌గా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెనాలి సబ్ కలెక్టరుగా ఇంకా ఎవర్నీ నియమించలేదు.

సాగర్ జలాశయానికి స్వల్పంగా వరద

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువ శ్రీశైలం నుండి నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో డ్యామ్ 2 క్రష్ట్ గేట్లను 7 అడుగుల మేర ఎత్తి 22,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలాశయానికి 69,884 క్యూసెక్కులవరద కొనసాగుతుంది. శుక్రవారం ఉదయం 4 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో మధ్యాహ్నం రెండు గేట్లను మూసి వేసి 2 గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. సాగర్ జలాశయానికి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగుల వద్ద ఉంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,191 క్యూసెక్కులను, కుడి కాల్వ ద్వారా 8375 క్యూసెక్కులను, ఎడమ కాల్వద్వారా 7518 క్యూసెక్కులను ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులను లో లెవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల, మొత్తంగా రిజర్వాయర్ నుండి 69,884 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

మార్కెట్ వ్యర్థాలను పరిశీలిస్తున్న కమిషనర్

మార్కెట్ వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించాలి

గార్బేజ్ డంపింగ్ పాయింట్లను పరిశీలించిన కమిషనర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని ప్రధాన మార్కెట్ నుండి ఉత్పత్తయ్యే వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. నందివెలుగు రోడ్డు విస్తరణ పనులను, బాలాజీ నగర్, కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్, రైతు బజార్, ఆనంద్‌పేట తదితర ప్రాంతాల్లో పారిశుధ్యం, పొన్నూరు రోడ్, ఏటుకూరు రోడ్లలోని గార్బేజ్ డంపింగ్ పాయింట్లను కమిషనర్ శనివారం పరిశీలించారు. కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్, రైతు బజార్‌లను పరిశీలించి, అక్కడి వ్యాపారులతో మాట్లాడుతూ మార్కెట్‌ల నుండి వచ్చే వ్యర్థాలను రోడ్లపై వేయటం వల్ల వాటిని తొలగించడంలో జాప్యమైతే దుర్గంధం వచ్చి ప్రజారోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వ్యర్థాల నిర్వహణకు వ్యాపారస్తులు సహకరించాలని, ఇష్టానుసారం రోడ్ల మీద వేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొల్లి శారద హోల్‌సేల్ మార్కెట్‌లో ఆశీలు వసూళ్ల టెండర్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నందివెలుగు రోడ్డు విస్తరణలో భాగంగా జిఎంసి తరుపున చేపట్టాల్సిన పనుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. పొన్నూరు రోడ్, ఏటుకూరు రోడ్డులోని డంపింగ్ యార్డులను పరిశీలించి ప్రతి రోజు వస్తున్న వ్యర్థా వివరాలు, జిందాల్‌కు పంపుతున్న వ్యర్థాల వివరాలు అడిగి తెలుసుకొని, వ్యర్థాలను ప్రజలు తడి పొడిగా తమ ఇళ్ల వద్దనే విభజించి, ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. డివిజన్ల వారీగా ప్రజారోగ్య కార్మికులను రేషనలైజేషన్ చేయాలని ఎంహెచ్‌ఓని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ శ్రీధర్, శానిటరీ సూపర్వైజర్ ఆయుబ్ ఖాన్, ఏఈ సునీల్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సలాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎం. ఐజాక్, ఏడుకొండలు శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీరు మురుగుమయం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగిస్తున్నారు. పలకలూరు జిఎంసిలో విలీనమైనా తాగునీటి సదుపాయం కల్పించకపోవటంతో చెరువు నీరే ఆధారమైంది. కార్పొరేషన్ సహకారంతోనే బోర్లు వేసుకొని చెరువు నీటిని వినియోగిస్తున్నారు. ఇప్పుడు ఆ చెరువులోకి అనేక సంస్థలకు చెందిన భవనాల నుండి మురుగును మళ్లించారు. సత్య అపార్ట్‌మెంట్ వారు, ఎస్ఆర్ కాలేజి వారు, మాస్టర్‌మైండ్స్ విద్యా సంస్థలకు చెందిన భవనాల నుండి మురుగు చెరువులోకి మళ్లించారు. దీంతో స్థానికంగా చెరువు నీరు వినియోగిస్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నీటిని వినియోగిస్తే డయేరియా, దద్దుర్లు వస్తాయని భయపడుతున్నారు. తాగునిటి చెరువులోకి మురుగునీరు రాకుండా నిలువరించాలని, జిఎంసి నుండి శాశ్వతంగా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నల్లపాడు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న చెరువులోకి కూడా సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్ వారు మురుగును మళ్లించారు. దీంతో ఇప్పటి దాకా నల్లపాడుకు చెందిన ప్రజలు వారి పశువులకు నీటి కోసం చెరువు బురదమయంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. సరైన డ్రెయినేజి వ్యవస్థ లేకుండా బిల్డర్లు భవనాలు నిర్మించటంతో ఆయా అపార్ట్‌మెంట్స్‌లోని నివాసం ఉంటున్న వారు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తాగునీటి కలుషితాన్ని సత్వరమే నివారించాలని, తమ ఆరోగ్యాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అవినీతి, నిర్లక్ష్యంపై ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు గంటన్నర పాటు చర్చ జరిగింది. త్వరగా ఈపథకం పూర్తిచేయాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కోరగా చర్యలు తీసుకుంటామని కమిషనర్, ఇంజినీరింగ్ ఎస్ఇ హామీ ఇచ్చారు. తరువాత గుంటూరులో నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం నిర్మాణం అసంపూర్తిగా ఉందని దీనిని ఎప్పుడు పూర్తి చేస్తారని లక్ష్మణరావు ప్రశ్నించారు. పిపిపి పద్ధతిలో పూర్తి చేస్తామని అధికారులు చెప్పగా లక్ష్మణరావు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ స్థలాన్ని, కట్టడాలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తామంటే సహించమన్నారు. కార్పొరేషన్ నేరుగా ఆడిటోరియం నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు. 10 ఏళ్లుగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు రూ.3.60 కోట్లు ఖర్చు చేశారన్నారు. రెండేళ్లలో ఏటా రూ.5 కోట్లు కేటాయించి పూర్తి చేయాలన్నారు. అలాగే నగరంలో ఆర్వోబి, ఆర్‌యూబిల నిర్మాణంపై లక్ష్మణరావు అడిగిన ప్రశ్నకు అధికారులు సమాధానం రైల్వే శాఖ కు ప్రతిపాదనలు పంపామన్నారు. అయితే ఆర్‌యూబి నిర్మించాలంటే ఆర్వోబి ఏర్పాటు చేయడం ఏమిటని లక్ష్మణరావు ప్రశ్నించగా ఆర్‌యూబిలను రైల్వేశాఖ నిలిపివేసిందని మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. అందువల్ల ఆర్వోబిలను ప్రతిపాదించినట్టు తెలిపారు. అయితే వీటికి కూడా నగర పాలక సంస్థ తరుపున చేయాల్సిన ప్రక్రియ చేయకుండా ప్రతిపాదనలు పంపి ఊరుకుంటారా అని లక్ష్మణరావుతో పాటు పలువురు కార్పొరేటర్లు ప్రశ్నించారు. భూసేకరణ, నష్టపరిహారం, ఇతర అంశాలపై కూడా కార్పొరేషన్ అధికారులు దృష్టిసారించాలన్నారు.

నగరంలో అభివృద్ధి పనులతోపాటు కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై సబ్ కమిటీలను నియమించాలని ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ సూచించారు. ప్రతి విషయం మేయర్, కమిషనర్ చూడలాంటే సాధ్యం కాదని, స్థానికంగా కార్పొరేటర్లు, స్థానిక అధికారులతో కలిపి ఎక్కడికక్కడ సబ్ కమిటీలు ఉండాలని వారి ద్వారా తగిన ఫీడ్ బ్యాక్ తీసుకుని సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. అన్న క్యాంటిన్ల ఏర్పాటు మంచి నిర్ణయం అని ఎమ్మెల్సీ ఏసురత్నం కొనియాడారు. కొన్ని అంశాల్లో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వ్యాఖ్యానించగా ఇందుకు మేయర్ కావటి మనోహర్ నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ అంశంపై కూడా టిడిపి, వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో కార్పొరేషన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లుకు సొమ్ములు సకాలంలో ఇవ్వలేదన్నారు. కొత్త ప్రభుత్వంలో నిధులు తెచ్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ తీరుపై అసహనం వ్యక్తం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజధాని జిల్లా కేంద్రంలో చెత్త, పారిశుధ్య నిర్వహణ దారుణంగా ఉందన్నారు. కనీసం ఇంటి వద్ద చెత్త కూడా ఎత్తలేని పరిస్థితిలో మున్సిపల్ అధికారులు ఉన్నారన్నారు. సరైన సిబ్బంది, యంత్రాలు లేవని సాకు చూపి అధికారులు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తాగునీటి సమస్యను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చిన్న సమస్యల పరిష్కారం కోసం ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా ప్రయోజనం లేదన్నారు. అనేక డివిజన్లో చెత్త వేయడానికి కూడా బిన్లు లేవు. కాలువలో పేరుకుపోయిన సిల్ట్ తొలగించడానికి అనేక కారణాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు.

రాజీవ్ గాంధీ నగర్‌లో కార్పొరేటర్ రమ్య, ఆమె తండ్రి, మాజీ ఎమ్మెల్యే ముస్తాఫా, ఆయన కూతురు ఫొటోలతో శిలాఫలకాలను వేయడాన్ని ఎమ్మెల్యే నశీర్, టిడిపి కార్పొరేటర్లు తప్పుపట్టారు. వీటిని వెంటనే తొలగించాలని అధికారులను కోరారు. తరువాత కొద్దిసేపటికి వచ్చిన కార్పొరేటర్ రమ్య ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వార్డులో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ప్రొటోకాల్ పాటించారా? ఎమ్మెల్యేగా ఉన్న ముస్తాఫా పేరు కూడా వేయలేదని, తన సొంత నిధులతో శిలాఫలకాలను ఏర్పాటు చేసుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. ఈ అంశంపై టిడిపి, వైసిపి కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగింది. అరుపులు, కేకలతోసమావేశం దద్దరల్లింది. దీంతో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు జోక్యం చేసుకుని నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కమిషనర్‌కు సూచించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు జోక్యం చేసుకుంటూ జిల్లా ప్రొటోకాల్ అధికారిగా ఉన్న డిఆర్వో అనుమతితో శిలాఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనుమతి లేని వాటిని తొలగిస్తామన్నారు. తమ వాటికి అనుమతి ఉందని వైసిపి కార్పొరేటర్లు తెలిపారు. అనుమతి లేకుండా ప్రొటోకాల్ నిబంధనలు పాటించకుండా ఏర్పాటు చేసే తొలగిస్తామని కమిషనర్ తెలిపారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విజిలెన్సు దర్యాప్తు చేయించాలన్నారు. సమావేశంలో హోర్డింగ్‌ల ద్వారా ఆదాయం రాకపోవడం, అవినీతి అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, ఈచంపాటి ఆచారి, రోషన్, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు దీనిపై అధికారులు ఏజెన్సీలతో లాలూచి పడుతున్నారని ఏజెన్సీలు చెక్కులు ఇచ్చి కార్పొరేషన్‌కు నిధులు జమ చేయకుండా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని అంశాలపై తాను రెండు మూడు రోజుల్లో చర్చిస్తానని కమిషనర్ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. అంతకుముందు సమావేశం ప్రారంభం కాగానే ఇటీవల కేరళలోని వాయినాడ్‌లో కొండచరియలు విరిగి పడి మృతి చెందిన వారికి, కొలకత్తాలో హత్యకు గురైన వైద్యురాలికి నివాళి అర్పిస్తూ సమావేశం మౌనం పాటించింది. నూతనంగా ఎన్నికయిన ముగ్గురు ఎమ్మెల్యేలు నశీర్, రామాంజనేయులు, గల్లా మాధవిని టిడిపి కార్పొరేటర్లు సత్కరించారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరెడ్డి

చలపతిలో సర్ రామనాథ్ చోప్రా జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో ప్రముఖ భారతీయ ఔషధ నిపు ణులు ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫార్మ కాలజీగా కీర్తించబడే సర్ రామ్‌నాథ్‌చోప్రా జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ వివిధ రకాల మొక్కలు, పదా ర్థాల ఔషధ లక్షణాలపై సమగ్ర సమా చారంతో 'మెటీరియల్ మెడికా ఆఫ్ ఇండియన్ డ్రగ్స్' పుస్తకాన్ని రచించారని, ఔషధ శాస్త్రవేత్తలు, ఆరోగ్య సంరక్షక అభ్యా సకులకు ఈ పుస్తకం ఒక వరంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఫార్మకాలజీ విభాగం 'అన్‌లాకింగ్ పొటెన్షియల్ : ది పర్సనాలిటీ ఆఫ్ యం.ఆర్ఎన్ఎ ఇన్ మోడరన్ హెల్త్‌కేర్' అంశంపై హైద రాబాద్ సిఎస్ఐఆర్ వ్యాక్సిన్ ఇమ్యునాలజీ సీనియర్ సైం టిస్ట్ డాక్టర్ బోనమ్ శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:1014/ 2020

Between:
State Bank Of India, RACPC, Guntur (Previously State Bank of Mysore, Guntur amalgamated into State Bank of India), Rep.by it's Manager- Recovery ....Plaintiff
And
Talamanchi Aparajith Kumar and Others ..... Defendants

To.
D-1: Talamanchi Aparanjith Kumar, S/o. Yesudas,
D-2: Talamanchi Yesudas, S/o. Devadas,Both are R/o.#7-17-269/1, 1st Line, Mallikarjunapet, Guntur
D-3: Burusu Sivaiah,S/o.Chandraiah, R/o.# 8-10-103, 1 line, Nehru Nagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:06-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:06-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No: 450/2019

Between:
State Bank Of India, RACPC, Guntur (Previously State Bank of Hyderabad, Nehru Nagar Branch, Guntur amalgamated into State Bank of India),Rep.by it's Manager- Recovery ....Plaintiff
And
Ghattamaneni Ratna Kumari..... Defendant
To.
Ghattamanent Hatna Kumari,
D/o. Marineni Venkateswarlu,
R/o.#7-19-154/3, 1 Line, Opp. Omkar Temple, Vasantharayapuram, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన గుంటూరు సిటీ, సంపత్‌నగర్, 9వ లైను, డోరు నెం. 82-9-631రు కాపురస్తులు అల్లం కోటేశ్వరరావు గారి కుమారుడు అల్లం శివరామకృష్ణ మరియు గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, జంగంగుంట్లపాలెం గ్రామం, డోరు నెం. 9-28రు కాపురస్తులు యర్రు నరసింహారావు గారి యర్రు సాయి గోపినాథ్ యిరువురి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం, లాలుపురం కాపురస్తులు తులసి వెంకటేశ్వర్లు గారి కుమారుడు తులసి నాగేశ్వరరావు గారు ది.23-08-2002వ తేదీన గుంటూరు సిటీ, స్థంబాలగరువు, డోరు నెం. 2-12-40రు కాపురస్తులు జాగర్లమూడి సుబ్బయ్య గారి కుమారుడు జాగర్లమూడి సాంబయ్య గారి వద్ద కొనుగోలు చేసుకొని, వారి పేరుతో విక్రయ దస్తావేజును వ్రాయించుకొని, సదరు దస్తావేజును నల్లపాడు సబ్ రిజిష్టరు వారి ఆఫీసు, 1వ పుస్తకం నందు ద.నెం. 3332/2002రు గాగల విక్రయ దస్తావేజను వ్రాయించుకొని, సర్వాధికారములతో అనుభవించున్న ఆస్థిని, నాక్లయింట్లులకు విక్రయించుచున్నందున, నాక్లయింట్లు సదరు తులసి నాగేశ్వరరావు గారు ద్వారా విక్రయ బయానా అగ్రిమెంటు కుదుర్చుకొని, కొంత క్రయధనం చెల్లించియున్నారు. కావున నాక్లయింట్లు సదరు ఆస్థి కొనుగోలు చేసి, బ్యాంకు నందు ఋణం పొందుపోవుచున్నందున ఏవరైనా సదరు ఆస్థి పై యేవిధమైన అభ్యంతరాలు, క్లయిములు, కోర్టు జప్తులు, ఇతర విక్రయ అగ్రిమెంట్లు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజులలోగా నాకు గానీ, నాక్లయింట్లుకు గానీ, వ్రాతపూర్వకమైన అభ్యంతరములు, తెలియజేయగలరు. గడువు లోగా యెట్టి క్లయిములు తెలియజేయని యెడల, సదరు ఆస్థి నెప్పించి, ఆస్థిగా భావించి, నాక్లయింట్లు సక్రమైన విక్రయ దస్తావేజులను పొందెదరని తదుపరి వచ్చే యెట్టి క్లయిములైనను, నా క్లయింట్లు హక్కులను బైండుచేయు జలరు.

షెడ్యూలు

గుంటూరు డి.నల్లపాడు సబ్.డి. గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ ఏరియాలోని స్థంబాలగరువు, బాపతు నల్లపాడు గ్రామ డి.నెం.233/ఏ 1రు, య. 4 - 61శెంట్లు మింజుమలె నందు య. -10శెంట్లు గాగల స్థలం అందు నిర్మించిన ఆర్.సి.సి. డాబాయిల్లు, డోరు నెం. 2-12-40రు, మునిసిపల్ అసెస్మెంటు నెం.1403రు, గాగల ఆస్థినకు హద్దులు
తూర్పు - యాసం కుమారి గారి స్థలం, యీ ఆస్థి ప్రహరిగోడ హద్దు లి. 106లు
దక్షిణం - - మెట్టు సాంబిరెడ్డి గారి ఆస్థి హద్దు, యీ ఆస్థి ప్రహరి గోడ హద్దు లిం. 96లు
పడమర - ఆలపాటి చౌదరయు గారి ఆస్థి, యీ ఆస్థి ప్రహరిగోడ హద్దు లిం. 103లు
ఉత్తరం - మునిసిపల్ రోడ్డు, యీ ఆస్థి ప్రహరిగోడ హద్దు లిం. 96లు

యీ హద్దుల మధ్య య. 0 - 10 శెంట్లు లేక చ.గ. 484లు లేక చ.మీ. 404 - 68ర్లు గాగల స్థలం అందు నిర్మించిన ఆర్.సి.సి. డాబాయిల్లు, సదరు యింటికి అమర్చిన కలప, కప్పు, తలుపులు, ద్వారబందాలు కిటికీలు వగైరాలతో....

" పాంచజన్య"
తురగా కుమార వీరభద్ర శర్మ, అడ్వకేట్,
అశోక్ నగర్, గుంటూరు.
సెల్ నెం. **99128 92997**

గృహహింసపై కేసు

ప్రజాశక్తి - పెదకూరపాడు: తన భర్త, అత్తమామలు వేధిస్తున్నారని మండలంలోని హుస్సేన్‌గరానికి చెందిన బత్తుల రోజా పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు గృహహింస పై కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

సిఐ శోభన్‌బాబుకు సన్మానం

ప్రజాశక్తి-వినుకొండ

రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవాకు ప్రసాంశాపత్రాన్ని అందుకున్న పట్టణ సిఐ యు.శోభన్‌బాబును పలువురు అభినందనలు తెలిపారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎనుమల నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు సేవలేపురం మండల మాజీ జడ్పిటిసి మల్లవరపు రవికుమార్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ జుంజు యోహానులు పూలమాల, బొకేలు దుశ్శాలువాలతో సన్మానించారు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు. కార్యక్రమంలో పాస్టర్ ఆనందరావు, పరిమి ఇశ్రాయేలు, ఏసుదాసు, గడిపుడి రమేష్ పాల్గొన్నారు

దావాసమన్లు

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

O.S.No: 1820/2022

Between:
Punjab National Bank,
Station Road, Guntur,Rep.by it's
Chief Manager, Guntur .....Plaintiff
AND
Ala Suresh Kumar ....Defendant
To,
Ala Suresh Kumar, S/o.Nagaiah,
R/o.Door No.16-15-185, 1st line Sri Krishna Nagar, Suddapalli Donka Road, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:03-09-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:03-09-2024

ఎస్.ఎ.ఖాదర్,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:1808/ 2022

Between:
Nuthalapati Raghava Sharma ....Plaintiff
And
Jeldi Bala Suman........ Defendant
To.
Jeldi Bala Suman, S/o. Late Sudhakara Rao, R/o. Door No.5-60-3/142, 7th Line, Cobaldpet, Guntur, Guntur District

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:29-08-2024

దాసరి బాలకృష్ణయ్య,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరుజిల్లా, తాడికొండ మండలం, బండారుపల్లి శివారు గరికపాడు గ్రామం, డోర్ నెం. 2-61, కాపురస్తులైన మల్లవరపు ప్రకాశరావు, తండ్రి మల్లవరపు ఆరోగ్యం గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 9560/2023, గారి రిజిష్టరు కాబడిన లింకు దస్తావేజు ద్వారా బండారుపల్లి శివారు గరికపాడు గ్రామ పంచాయతీ లోని దఖలు ఆస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ దస్తావేజులను ది. 14-8-2024న ఫొటోస్టాట్ తీయించుకొను నిమిత్తం నల్లబాడు జిరాక్స్ షాపు వద్ద నుండి ఇంటికి వచ్చుచుండగా లింక్ దస్తావేజు నెం. 442/1998. ఈ డాక్యుమెంట్‌లోని 3వ పేజీ పోగొట్టుకొని వున్నాడు. కావున లింకు దస్తావేజు నెం. 442/1998. ఈ డాక్యుమెంట్‌లోని 3వ పేజీ ఎవరికైనా దొరికినచో లేక తెలిపిన యెడల నా క్లయింటు చిరునామాకు గాని అడ్వకేటు గారికి గాని తెలియజేయగలరు.

రుద్రపాటి రత్నపాల్,
అడ్వకేట్, నోటరీ
లంకావారి వీధి, తెనాలి.
సెల్ : 9346368595

పురపాలకసంఘ కార్యాలయం, చిలకలూరిపేట

ఆర్.ఓ.సి.నెం.279/2024/ఇ1 **తేది.17-08-2024**

ఆసక్తి వ్యక్తికరణ నోటీసు

చిలకలూరిపేట పురపాలకసంఘమునకు సంబంధించి ఎన్.హెచ్-16 నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపుల కాలువలు నిర్మించుట పనికి పూర్తి అంచనాలు, డ్రాయింగ్ మరియు హైడ్రాలిక్స్ డిజైన్లు, లెవల్స్, వగైరాలతో కూడిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డి.పి.ఆర్) తయారుచేసి ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ తెలుపవలసినదిగా నిష్ణాతులైన కన్సల్టెన్సీ ఏజెన్సీ వారిని కోరడమైనది. సదరు ప్రతిపాదనలు 20-08-2024 తారీఖున సాయంత్రం 4.00 గంటలకులోపు సీల్డ్ కొటేషన్లు ద్వారా అందజేయవలెను. ఇంకనూ ఏవైనా సాంకేతిక అంశముల కొరకు పురపాలకసంఘ కార్యాలయములో ఇంజనీరింగ్ విభాగము నందు సంప్రదించగలరు.

సం/-కమీషనరు, చిలకలూరిపేట పురపాలకసంఘం.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.156/2022

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Shaik Karimulla, S/o Pullaiah, Muslim, aged 42 years, Agriculturist, Door No.4-2, Kammavaripalem, Chilakaluripet Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
...Defendant

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.30-08-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.30-08-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.64/2021

Between:-
State Bank of India(e-Andhra Bank) Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
Gurram Srinivasa Rao, S/o.Perumallu, Hindu, aged 50 years, Agriculturist, Door No.3-26, Sandepudi Village, Edlapadu Mandal, Palnadu District. JCJC, Chilakaluripet. ... Defendant

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.13-09-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.13-09-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.40/2020

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Chelli Galaiah, S/o.Lingaiah, Hindu, aged 38 years, Agriculturist, Door No.1-148, Purushothamapatnam, Chilakaluripet Post& Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
... Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.13-09-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.13-09-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.138/2023

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Kondru Krishnaveni, W/o.Rajasekhar, Hindu, aged 28 years, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District. JCJC, Chilakaluripet. ... 2nd Defendant

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.19-08-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.19-08-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

GENERAL NOTICE

IN THE COURT O THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: TENALI

I.P. NO. 9/2024

Between :
Kothamasu Venkata Gopi Krishna
... Petitioner
And
Gummadi Rama W/o Sambasiva Rao
D.No. 12-12-30, Shadikhana Road, pandurangapet, Tenali, Guntur District.
.... Respondent

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ మీ హాజరు నిమిత్తం ది. 21-8-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 21-8-2024

ఎస్.బి.శివ,
పిటీషనర్ తరఫు అడ్వకేట్,తెనాలి.
సెల్ నెం : 9885551111

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.251/2021

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Polu Narasimham, S/o Yarraiah, Hindu, aged about 43 years, Agriculturist, R/o. Door No.1-141, Chakali Colony, Chilakaluripet Post&Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
2.D.Kasaiah, S/o Venkaiah, Hindu, Agriculturist, R/o. Marrivemula Village, Pulllalacheruvu Mandal, Prakasam District. JCJC, Markapuram. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.13-09-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.13-09-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.155/2022

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Pennaboina Satyanaryana, S/o Peda Narasaiah, Hindu, aged 40 years, Agriculturist, Kavuru Village,Chilakaluripet Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
2.C.Galiyya S/o.Lingaiah, Hindu, aged 50 years, Agriculturist, Door No.1-148, Purushothamapatnam, Chilakaluripet Town, Palnadu District. JCJC, Chilakaluripet. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.19-08-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.19-08-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.151/2020

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.D.Kasaiah, S/o Venkaiah, Hindu, Agriculturist, R/o. Marrivemula Village, Pulllalacheruvu Mandal, Prakasam District. JCJC, Markapuram.
2.Pennaboina Satyanaryana, S/o Peda Narasaiah, Hindu, aged 40 years, Agriculturist, Kavuru Village,Chilakaluripet Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.13-09-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.13-09-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.60/2022

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Doppalapudi Sujatha, W/o.Apparao, Hindu, aged about 40 years, Agriculturist, R/o. Door No.7-88, Near Sivalayam Temple, Main Road, Chilakaluripet Post&Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
2.D.Apparao, Hindu, aged about 45 years, Agriculturist, R/o. Door No.7-88, Near Sivalayam Temple, Main Road, Chilakaluripet Post&Mandal, Palnadu District. JCJC, Chilakaluripet ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.19-08-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.19-08-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి కోర్టు నందు

O.S.No.19/2022

Between:-
Union Bank of India(e-Andhra Bank)Main Branch, Chilakaluripet
Rep.by.its Chief Manager ...Plaintiff
Vs
1.Karrivemula Venkatachalam, S/o.China Narasaiah, Hindu, aged 55 years, Agriculturist, R/o. Door No.2-111, 2nd Lane, Subbaiah Thota, Chilakalauripet Post&Mandal, Palnadu District. JCJC, Chilakaluripet.
2.Pennaboina Satyanaryana, S/o Peda Narasaiah, Hindu, aged 40 years, Agriculturist, Kavuru Village, Chilakaluripet Mandal, Palnadu District. JCJC, Chilakaluripet. ...Defendants

వాది బ్యాంకు వారు ఇందలి ప్రతివాదులపై దావా బాకీ వసూలు నిమిత్తము దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనందువలన శ్రీ కోర్టు వారు మీకు ఈ యొక్క పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్నారు. కావున మీరు ది.30-08-2024వ తేదీన ఉదయం గం.10-30లకు మీరు స్వయముగా గానీ, లేదా మీ యొక్క వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు లిఖితపూర్వకముగా తెలియపరచు కోగలరు. అట్లు కాని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచటమైనది.

వాయిదా తేది:ది.30-08-2024న ఉదయం గం.10-30 ని.లకు

//శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము//

ప్రతాప్ శ్రీనివాస్,
అడ్వకేట్, పండరీపురం,
చిలకలూరిపేట.

ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న విఆర్‌ఎలు

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించండి

- ఖాళీగా ఉన్న అటెండర్, నైట్ వాచ్మెన్ పోస్టులు వెంటనే భర్తీ చేయండి
- 2005 సర్వీస్ రూల్స్ ప్రకారం వీఆర్‌ఏలతో అటెండర్ నైట్ వాచ్మెన్ అక్రమ డ్యూటీలు చేయించొద్దు
- తెలంగాణ మాదిరిగా విఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేయండి
- విఆర్‌ఎల సంఘం ధర్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి డివిజన్ గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విఆర్‌ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సత్తెనపల్లి డివిజన్ గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనకు షేక్ బందగీ సాహెబ్, సత్తెనపల్లి డివిజన్ అధ్యక్షులు సంజీవరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ సత్తెనపల్లి డివిజన్ పరిధిలో 16 అటెండర్ పోస్టులు మరియు 6 నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా సంవత్సరాల తరబడి అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని, వీఆర్‌ఏల చేత అక్రమ డ్యూటీలు చేపిస్తున్నారని, నైట్ వాచ్మెన్ అటెండర్ గా వీఆర్‌ఏలను ఉపయోగించడం సరికాదని, 2005 సర్వీస్ రూల్స్ ప్రకారం గ్రామ రెవెన్యూ సహాయకులు పార్ట్ టైం ఉద్యోగులని, వీఆర్‌ఏ సర్వీసు రూల్స్ నిబంధనల ప్రకారం నైట్ వాచ్మెన్ అటెండర్ డ్యూటీ లను వీఆర్‌ఏల చేత చేపించరాదని, తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులను సీనియార్టీ పద్ధతిలో వీఆర్‌ఏల చేత భర్తీ చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే, వీఆర్‌ఏలకు పే స్కేలు తెలంగాణ మాదిరిగా అమలు చేయాలని నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు.

అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకి అందజేశారు. నిరసన కార్యక్రమంలో సత్తెనపల్లె మండల అధ్యక్షులు రవి,ప్రధాన కార్యదర్శి ముస్తఫా, నకరికల్లు మండల అధ్యక్షులు కాసులు, అమరావతి మండల అధ్యక్షులు రాజు, బెల్లంకొండ మండల అధ్యక్షులు సుందర్ రావు, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు రమేషు, మండల ప్రధాన కార్యదర్శి బుడే, రాజుపాలెం మండల అధ్యక్షులు సిద్దయ్య, సీతయ్య, శ్రీను, కోటేశ్వరరావు, కరిముల్లా, రవి, గణేషు, బ్రహ్మయ్య, శ్యాం సోను, మురళి పాల్గొన్నారు

కోల్‌కతా ఘటనను నిరసిస్తూ

విధులు బహిష్కరించి రోడ్డెక్కిన వైద్యులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోల్‌కతాలో యువ వైద్యురాలు మోమిత దేబనాథ్ (31) అత్యాచారం, హత్య ఘటనను ప్రపంచ వ్యాప్తంగా వైద్య సంఘాలు తీవ్రంగా ఖండించాయి. శనివారం నరస రావుపేట లో విధులను బహిష్కరించి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) వైద్యులు రోడ్డెక్కారు. దోషులను పట్టుకుని న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గళం విప్పింది. ఈ సందర్భంగా ఐఎంఎ పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగోతు ప్రకాశరావు పిలుపు మేరకు వైద్యులు పట్టణ నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, జాయింట్ కలెక్టర్ కు , అదనపు ఎస్పీ ఆర్.రాఘవేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ కోల్‌కత్తా ఆర్‌జికర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ అత్యాచారం,హత్యకు పాల్పడిన దోషులను త్వరితగతిన అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేటలో విధులను బహిష్కరించి నిరసన ర్యాలీలో పాల్గొన్న ఐఎంఎ వైద్యులు

అమరావతిలో..

కుమారుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ యువ వైద్యురాలి ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందుతులను కఠినంగా శిక్షించాలని వైద్యులపై హాస్పిటల్ పై దాడులను నివారించేందుకు చట్టాలు కఠినతరం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఘటనపై యావత్ భారతదేశం మొత్తం ఆవేదన చెందుతుంటే కొందరు నిందితులు మెడికల్ కళాశాలపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. పలువురు మహిళా వైద్యులు మాట్లాడుతూ ఘటనలో నిందుతులకు శిక్ష పడేవరకు దేశ వ్యాప్తంగా వైద్యులు తీవ్రంగా పరిగణించాలన్నారు. నేరానికి పాల్పడిన వారిని త్వరితగతిన న్యాయస్థానం ముందుకు తీసుకురావాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ పల్నాడు కార్యదర్శి డాక్టర్ పాలూరి శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి కారసాని శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ యలవర్తి వరబాబు,డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి,డాక్టర్ గార్లపాటి కష్ణ కాంత్,డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సూరా ప్రదీప్ రెడ్డి, డాక్టర్ నెల్లూరి రమేష్, ఎన్. రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ గడ్డం సునీత,కంకణంపాటి భారతి దేవి, డాక్టర్ నాగేశ్వరరావు. ఇతర వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

నిత్యం ప్రజారోగ్యం కోసం శ్రమించే వైద్యులకు, సిబ్బందికి రక్షణ కల్పించటంలో ప్రభుత్వం మరింత బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వ వైద్యశాల సూపరిం టెండెంట్ ఉదయభాను డిమాండ్ చేశారు. అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ జియాఉల్‌హక్‌కు వినతిపత్రం అందజేశారు.స్థానిక బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి నిందితులను కఠినంగా శిక్షించాలని నినదించారు. ఈ సందర్భంగా డాక్టరు ఉదయభాను, డాక్టరు రామ కోటయ్యలు మాట్లాడారు. ఆందోళన కార్యక్రమంలో డాక్టర్లు కెపి చారి, జయప్రకాష్, మురళిక్రిష్ణ, ఉపారాణి, లావణ్య, రాణి, రేవతి, వంశి, తిలక్, సిబ్బంది పాల్గొన్నారు.

మాచర్లలో తహశీల్దార్ జియాఉల్‌హక్‌కు వినతిపత్రం అందజేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి- అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా అమరావతి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ చందు లాల్ నాయక్ మాట్లాడుతూ వైద్యులపై ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన దోషులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి వైద్యులకు న్యాయస్థానాలపై నమ్మకం కలిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పెదకూరపాడులో..

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండల పరిధిలోని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి పి హెచ్ సి నుంచి ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడ్డారు. దోషులను వెంటనే శిక్షించాలని కోరుతూ క్యాండిల్ ను వెలిగించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా 75 తాళ్లూరు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారం,హత్యను ఖండిస్తున్నామన్నారు. నిరసనలో డాక్టర్ ఆదిత్యతోపాటు ఎంపీహెచ్ఈఓ విజయ్ కుమార్, సిహెచ్వోలు, ఏఎన్ఎంలు, ఆశాలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసుకున్న అన్నవరం సొసైటీ గుమస్తా శ్రీనివాసరెడ్డి మృతి

వేధింపులే బలి తీసుకున్నాయని కుటుంబ సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం అన్నవరం సొసైటీలో గుమస్తాగా పనిచేస్తున్న ఓరుగంటి శ్రీనివాస రెడ్డి (45) పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు. కొన్నేళ్లుగా అన్నవరం సొసైటీలో గుమస్తాగా పని చేస్తున్న శ్రీనివాసరెడ్డిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉద్యోగానికి రావొద్దనడం 2 నెలలకు పైగా వేతనం ఇవ్వకుండా ఆర్థికంగా ఇబ్బంది పెట్టడంతో పాటు సొసైటీలో పై అధికారుల వేధింపులు తాళలేక శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విదితమే.

గడ్డి మందు సేవించిన శ్రీనివాస రెడ్డిని హుటా హుటిన ఆస్పత్రికి తరలించినప్పటికీ బ్రతికించుకోలేక పోయామని కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు చూపరులను సైతం కంట తడి పెట్టించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మతుడు శ్రీనివాస రెడ్డి వద్ద శుక్రవారం సేకరించిన వాంగ్మూలం మేరకు వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తు న్నారు.

ఇటీవల కుమార్తె వివాహం జరిపించి సంతోషంగా ఉన్న సమయంలో శ్రీనివాసరెడ్డి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు సన్నిహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

శ్మశానాన్ని ఆక్రమించిన వారిపై చర్యల కోసం వినతి

ప్రజాశక్తి - తెనాలి

దళితుల శ్మశాన వాటికను ఆక్రమించి వారి పైనే అక్రమ కేసులు పెడుతున్న అగ్రకుల దురహంకారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు వినతిపత్రం శనివారం ఇచ్చారు. దుగ్గిరాల మండలం చింతలపూడిలో 80 ఏళ్ల క్రితం నుంచి సర్వేనెంబర్ 1192లో గల భూమిని దళితులు శ్మశాన వాటికగా ఉపయోగిస్తున్నారని, ఆ భూమికి ఇరువైపులా ఉన్న అగ్రవర్ణాల రైతులు.. శ్మశానం భూమిని ఇరువైపులా ఆక్రమించారని చెప్పారు. గతంలో 40 అడుగులు వెడల్పు, 450 అడుగుల పొడవున్న భూమి... ఆక్రమణ కారణంగా 10 అడుగులకు కుదించుకుపోయిందన్నారు. స్థానిక సర్పంచ్, తహశీల్దార్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ కూడా దళితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. విచారణ జరిపించి కూడా దళితులకు న్యాయం చేయలేదన్నారు. 1235 జీవో ప్రకారం దళితులకు స్మశాన భూమి కేటాయించే సదుపాయం ఉందని తక్షణమే ప్రభుత్వం అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, వారి చెర నుంచి ఆక్రమిత భూమిని విడిపించాలని, లేకుంటే దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు జె.బాలరాజు, ఆర్.కోటేశ్వరరావు, ఇమ్మానుయేలు, ఎం.రత్నకుమార్ పాల్గొన్నారు.

24న విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్నాతకోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : విజ్ఞాన్ యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవం ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ప్రకటించారు. ఈ మేరకు స్నాతకోత్సవ బ్రోచర్‌ను వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ, హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ఫౌండర్ అండ్ చైర్మన్ దొంతినేని శేషగిరిరావు, హైదరాబాద్‌లోని లోకేష్ మెషీన్స్ ఫౌండర్ ముల్లపూడి లోకేశ్వరరావు, ఇండియన్ కంపోజర్ అండ్ సింగర్ సాలూరి కోటేశ్వరరావు (కోటి) హాజరవుతున్నారని తెలిపారు. స్నాతకోత్సవంలో తమ యూనివర్సిటీ 1526 మందికిపైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నదని తెలిపారు. 26 మంది బ్రాంచ్‌ల వారీగా అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తామన్నారు. వివిధ రంగాల్లో అందించిన సేవలకుగాను దొంతినేని శేషగిరిరావు, ముల్లపూడి లోకేశ్వరరావు, సాలూరి కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్‌లు ప్రదానం చేస్తామని చెప్పారు.

యాంటీర్యాగింగ్‌పై సెయింట్ ఆన్స్‌లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

కార్యక్రమానికి హాజరైన ఎస్ఐతో విద్యార్థులు, అధ్యాపకులు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీలో బీఎస్సీ, బీకాం, బిసిఎ విద్యార్థినులకు యాంటీ ర్యాగింగ్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లపాడు పోలీసు స్టేషన్ ఎస్ఐ కె.ఏడుకొండలు హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ ఎలాంటి దుష్ప్రవర్తన కలిగిస్తుందో వివరించారు. ర్యాంగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మానసిక ఒత్తిడికి గురి చేయకుండా అందరూ స్నేహభావంతో కలిసి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు యాంటీ ర్యాగింగ్‌పై లఘు నాటిక ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెవ.సి.సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ జె.ప్రమీలారాణి పాల్గొన్నారు.

మలినేనిలో ముగిసిన ఐఓటి హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు : పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో 36 గంటల ఐఓటి హ్యాకథాన్ శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రస్తుత ప్రపంచంలో వివిధ రంగాల్లో సామాన్యులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే సాంకేతిక విభాగం ద్వారా పరిష్కారాలను నమూనాల రూపంలో తయారు చేశారు. విజ్ఞాన్ యూనివర్సిటీ ఇంక్యుబేషన్ మేనేజర్ అబ్దుల్ రియాజ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలను నమూనాలకే పరిమితం చేయకుండా నిజమైన ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయటానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం వాటికి కావాల్సిన సహకారం వివిధ రూపాల్లో అందిస్తుందని చెప్పారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ భవిష్యత్ ఐఓటి రంగానిదేనని, దీని ద్వారా ఎన్నో సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చన్నారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ డి.విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో రేపు వరల్డ్ ఫొటోగ్రఫీ డే వేడుకలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తామని జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత తెలిపారు. విభాగంలోని ఫొటోగ్రఫీ డిప్లమా కోర్సు ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఫొటోగ్రాఫర్లకు అదే రోజున బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఈనాడు పత్రిక సంపాదకులు ఎం.నాగేశ్వరరావు, వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధరరావు తదితరులు హాజరవుతారని తెలిపారు.

ఆర్థల సూర్యనారాయణకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిపిఎం నాయకులు ఆర్థల సూర్యనారాయణ 8వ వర్ధంతి సభ మండలంలోని ఖాజాలో శుక్రవారం రాత్రి జరిగింది. సూర్యనారాయణ చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ నిర్మాణంతోపాటు గ్రామ సంక్షేమానికి సూర్యనారాయణ చేసిన సేవలను ఎనలేనివన్నారు. సామాజిక తరగతుల మధ్య సమానత్వానికి పాటుపడ్డారని చెప్పారు. రాజకీయ పరిణామాలపై మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని డాంబికాలు పలికిన బిజెపిని ప్రజలు తిరస్కరించారని, పోరాటాలు, ఉద్యమాలు జరిగిన చోట, ప్రధానం గా రైతాంగ పోరాటాలు నిర్వహించిన చోట ఆ పార్టీకి గట్టి దెబ్బ తగిలిందని చెప్పారు. ఆ పార్టీ విధానాలు, బడ్జెట్ అంతా కార్పొరేట్ రంగానికే అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. పేదల రైతుల నడ్డి విరిచే విధంగా బడ్జెట్ ఉందని, వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించారని విమర్శించారు. ప్రముఖ న్యాయవాది నల్లూరి మాధవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన చట్టాలను వివరించారు. ప్రమాదకరంగా ఉన్న ఈ చట్టాలపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలకు మేలు చేసేలా చట్టాలుండాలనేగాని ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా కాదన్నారు. నియంతృత్వం దిశగా చట్టాలు మార్పు చేయడం ప్రమాదకరమని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కోటేశ్వరి, ఎ.ప్రకాశరావు, టి.ప్రసాద్‌రెడ్డి, ఎ.సాంబశివరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాధవరావు

ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన అమెరికా శాస్త్రవేత్త

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కుంచనపల్లిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పలువురు రైతుల పొలాలను అమెరికాకు చెందిన శాస్త్రవేత్త మిస్టర్ ఏరిక్, గుంటూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగాధిపతులు శనివారం సందర్శించారు. గ్రామానికి చెందిన ఆరుమళ్ల సాంబిరెడ్డి ఆర్గానిక్ ఫార్మ్ హౌస్‌ను, అమ్మిశెట్టి శ్రీనివాసరావు జామ తోట, పసుపు పంటను సందర్శించి ఏ విధంగా సేద్యం చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికా శాస్త్రవేత్త ఏరిక్‌కు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి వివరించారు. అనంతరం వెలుగు గ్రామ సంఘంలోని శాంతి మహిళా సంఘం సభ్యులతో వారు చర్చించి ప్రకృతి వ్యవసాయంలో వారు పాటిస్తున్న పద్ధతులను, ప్రకృతి వ్యవసాయం వల్ల లాభాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దూబే, సత్యనారాయణ, సుమ, బిందు, జాజిమల్లి పాల్గొన్నారు.

మట్టి నమూనాల ఫలితాలపై రైతు సదస్సు

మట్టి నమూనా ఫలితాల ఆధారంగా, సమీకృత ఎరువుల యాజమాన్యంపై, వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం చిర్రావూరులోని లైబ్రరీ సెంటర్ వద్ద రైతు సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి ఎ.శ్రీనివాసులు అధ్యక్షత వహించగా లాం ఫాం మృత్తిక విభాగ ప్రధాన శాస్త్రవేత్త వి.శైలజ మాట్లాడుతూ ఎరువులు అధికంగా వాడటం వల్ల భూగర్భ జలాలు, వాయు కాలుష్యం అవుతుందని చెప్పారు. భూమి చౌడుబారిపోయి, నిస్సారమై పంటల దిగుబడి తగ్గుతాయని వివరించారు. ఆ పంటలతో వండి. ఆహారమూ కలుషితమై, వివిధ రోగాలకు దారితీస్తుందని చెప్పారు. జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు హైమావతి మాట్లాడుతూ గ్రామ విత్తనోత్పత్తి ద్వారా బిపిటి 5204 విత్తనం తీసుకున్న రైతులు పొలంలో ఇతర రకాలు బెరుకులు (కేళీలు) లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఏవో శ్రీనివాసులు మాట్లాడుతూ పంట నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హులవుతారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు బి.శ్రీనివాసరావు, జనసేన ఉపాధ్యక్షులు పి.శివయ్య, గ్రామ ఉద్యాన సహాయకులు శాంతిశ్రీ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని వచ్చేనెల 5న జరిగే జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం జిల్లాలోని అన్ని యాజమాన్యాల్లో పనిచేస్తున్న వివిధ కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు వారి మండల విద్యాశాఖ అధికారులకు ఆగస్టు 22వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు దరఖాస్తులు పరిశీలించి, ఈనెల 24వ తేదీలోగా డిప్యూటీ డిఇఒలకు, అక్కడి 27వ తేదీలోగా డిఇఒకు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు కనీసం 15 ఏళ్ల బోధన అనుభవం ఉండాలని, ఎటువంటి క్రమశిక్షణ చర్య లకూ గురై ఉండకూడదని తెలిపారు. కావున ఎంఇఒలు, డిప్యూటీ డిఇఒలు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

20-24 తేదీల్లో ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి- పొన్నూరు : పొన్నూరు పురపాలక సంఘంలో ఉన్న 17 సచివాలయాల పరిధిలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ నయుం అహమద్ శనివారం తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇవి పని చేస్తాయని, ఆధార్‌లో మార్పులు, చేర్పులు, కొత్త కార్డు నమోదు తదితర సేవలు అందిస్తారని అన్నారు.

వంట కాల్వలకు తాత్కాలిక మరమ్మతులు

ప్రజాశక్తి-దుగ్గిరాల : 6 కిలోమీటర్లు దూరం ప్రవహించి దాదాపు 3 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే చినపాలెం పంట కాల్వ రెగ్యులేటర్ శిథిలావస్థకు చేరి పొలాలకు సకాలంలో నీరందక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని రైతులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి జల వనరులశాఖ అధికారులను పురమాయించారు. దీంతో శనివారం అధికారుల సమక్షంలో షట్టర్‌కు మరమ్మతులు చేపట్టారు. పెదపాలెం సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్ నీటి ప్రవాహం ఎక్కువై పంటలు మునగకుండా ఇసుక బస్తాలను వితరణగా అందించగా టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు ఐరన్ షట్టర్, పొక్లెయినర్‌ను తెప్పించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

వేధింపులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - తెనాలిరూరల్ : లైంగిక వేధింపుల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని రైల్వే చైల్డ్ హెల్ప్‌లైన్ మెంబర్ లక్ష్మణ్ అన్నారు. స్థానిక నల్లమోతు చెంచు రామానాయుడు పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి తరగతిలో బాలికల శాతం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎంఇఒ-1 ఎం.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై ఇటీవల జరిగిన హత్యాచారం అత్యంత బాధాకరమని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులపట్ల ధైర్యంగా ఉండాలన్నారు. లక్ష్య సాధనకు ఉన్నత చదువులను అభ్యసించాలని చెప్పారు. ఎంఈఒ-2 మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్డు, చిక్కీలతో పాటు అత్యంత పోషకాలు కలిగిన భోజనం అందిస్తున్నామన్నారు. హెచ్‌ఎం పివి సుధారాణి, మహిళ పోలీస్ సౌమ్య, వెంకటలక్ష్మి, సిఆర్పీ సిహెచ్ శ్రీదేవి పాల్గొన్నారు.

భావితరాల కోసం స్థలాలను గుర్తించండి: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మున్సిపల్, ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటి రక్షణా చర్యలు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ దేవళ్ళ వెంకటదాసును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్‌హాల్లో ఛైర్మన్ మాచర్ల చినఏసోబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే జూలకంటి ఆంజనేయులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను వ్యవస్థల కోసం కాకుండా వ్యక్తుల కోసం వదిలేస్తే భావితరాలు మనల్ని క్షమించదన్నారు. కొంత మంది వ్యక్తులు తమ స్వార్థం కోసం భూములను కబ్జా , అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. మాచర్ల పట్టణ, పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, మున్సిపల్ భూములను తక్షణం గుర్తించి వాటికి బౌండరీస్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. క్రీడా స్థలం ఏర్పాటుకు సదరు మంత్రిని నిధులు అడిగినట్లు తెలిపారు. అవసరమైన స్థలం గుర్తించి వివరాలు పంపామన్నారు. ప్రభుత్వ వైద్యశాలను ఆధునీకరించేందుకు స్థలం అవసరమని గుర్తించాలన్నారు. కుడికాలువ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు గురించి కరెంట్ ఎడిఇతో చర్చించారు. మున్సిపల్ రిజర్వాయర్ చుట్టు ఉన్న దిబ్బలను తొగించాలన్నారు. మంచినీటి సరఫరాలో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, దొంగతనాల కట్టడికి త్వరలో పోలీసులతో సమీక్షిస్తానన్నారు. కౌన్సిలర్ గట్ల అరుణకుమారి మాట్లాడుతూ చంద్రవంక పక్కనున్న ఇటుకబట్టీల నుండి డస్ట్ వస్తోందని, నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం రూ.49 లక్షలు వ్యయంతో మున్సిపల్ వాటర్ సరఫరా విభాగంలోని పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి అమరేశ్వర ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం ఆర్ఓ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దీనికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన దివిస్ లేబరేటరీ లిమిటెడ్ కంపెనీ ముందుకొచ్చింది. రూ.33 లక్షలా 27 వేలా 600 ఖర్చుతో జలప్రసాదం స్కీం ద్వారా నిర్మించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ కంపెనీ సభ్యులు కిషోర్, కోటేశ్వరావు, అమరేశ్వర ఆలయ కార్యనిర్వాహణాధికారి వేమూరి గోపీనాథశర్మతో కలిసి ఆర్వోవాటర్‌ప్లాంట్ల ఏర్పాటు కోసం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి సూచనలు చేశారు. ఈ పరిశీలన ఏర్పాట్లపై ఆ కంపెనీ సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్స్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆలయ అధికారి గోపీనాథ్ శర్మకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

జర్నలిస్టులకు అన్నివిధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎపియుడబ్ల్యూజె 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఎపియుడబ్ల్యూజె జెండా దిమ్మె వద్ద జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో అక్రమ కేసులు, వేధింపులకు గురై జర్నలిస్టులు ఇబ్బందులు పడ్డారని, తమ ప్రభుత్వంలో స్వచ్ఛగా సమస్యలను వెలికి తీసి పాలకులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇప్పించి, ఇళ్ళు కట్టించే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు ఆహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐజెయు కౌన్సిల్ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాధరణి మురళి, మాచర్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తమాసు శ్రీరామమూర్తి, పటాన్ జాన్‌ఖాన్, ఐజెయు మాజీ కౌన్సిల్ సభ్యులు తుమ్మేపల్లి సాంబశివరావు, రాచమంటి ఆదివిష్ణుయాదవ్, సీనియర్ సభ్యులు మాగులూరి రాంబాబు, మల్లికార్జునరావు, షేక్ ఆన్వర్‌బాషా, గణేష్, షేక్ అక్బర్‌బాషా, పుల్లారెడ్డి, చంద్రారెడ్డి, ఓరుగంటి చెన్నకేశవరావు, దానియేలు, రూబెన్, దాసు, ముక్కంటి పాల్గొన్నారు.



చిలకలూరిపేటలో అన్నదానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కలం యోధులకు అండగా నిలిచి వారి సమస్యలపై పోరాటాలు చేసే ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని పలువురు అధికారులు, నాయకులు కొనియాడారు. ఏపీయూ డబ్యూజె 67వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమా న్ని పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం చేశారు. దీనికి తహశీల్దారు షేక్ హుస్సేన్, అర్బన్ సీఐ రమేష్‌లు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. మార్కెట్ ప్రాంతంలోని గాంధీ పార్కులో ప్రెస్‌క్లబ్ సభ్యులుతో కలసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకష్ణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ టిడిపి ఉపాధ్యక్షులు గుంజి వీరాంజనేయులు వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. అధ్యక్ష,కార్యదర్శి అడపా అశోక్ కుమార్, కార్యదర్శి షేక్ దరియావలి దింతెనపాడు ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, ప్యాడ్‌లు, పెన్సిల్, జామింట్రి బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్స్, రొట్టెలు పంపిణీ చేశారు.

వాణిజ్య పంటలపై రైతులు మొగ్గు చూపాలి

ప్రజాశక్తి-ఈపూరు

రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని గుండెపల్లి గ్రామంలో రైతు నెల్లూరు శ్రీనివాసరావు ఆరు ఎకరాల్లో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దాసరి నవీన్ కుమార్, ఏవో ఆర్.రామారావు, ఏఈఓ బి.అప్పారావు, వీహెచ్ యతేంద్ర నాగరాజు, ఆయిల్ పామ్ కంపెనీ కోఆర్డినేటర్ నవీన్ పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటిపాడు బ్రాంచి : హరిహర మహల్ ఎదురుగా, కొరిటిపాడు, గుంటూరు - 522007

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత (లు) : శ్రీ వెన్నపూస బాపిరెడ్డి (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి : కోటిరెడ్డి, డి.నెం. 1-572, గ్రామం - కొత్తపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523247. **సహ ఋణగ్రహీత : శ్రీమతి వెన్నపూస వాసవి,** భర్త : బాపిరెడ్డి, డి.నెం. 1-572, గ్రామం - కొత్తపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523247.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది : 29-06-2024 నాటికి బకాయి మొత్తం	1-4-2024-30-6-2024 వరకు వర్తించని వడ్డీ	పీనల్ వడ్డీ (సింపుల్)	ది. 30-06-2024 నాటికి బకాయి మొత్తం
HLGEN (160830100010864)	Rs. 55,23,611.94/-	Rs. 1,292.00	Rs. 428.00	Rs. 55,25,331.94/-

ప్రాధమిక హామీ : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ లిమిట్స్, కాజా గ్రామం, విజిటియం ఉడా అనుమతి పొందిన ఆర్.ఎల్.పి. నెం. 73/2013/గుంటూరు, డి.నెం. 139/1ఎ వద్ద ప్లాట్ నెంబర్లు 16 & 17కి చెందిన మొత్తం 1354 చ॥గ॥లు లేదా 1132.12 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 15 - 100.9 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 18 - 102.6 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 22 & 23 - 120.0 అ॥, **దక్షిణం :** 30 అ॥ వెడల్పు రోడ్డు - 120.00 అ॥.

షెడ్యూల్-బి : పైన తెలిపిన షెడ్యూల్-ఎ ఆస్తి అయిన 1354 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త, పేర్కొనబడని వాటా ఆస్తి 72.33 చ॥గ॥లు (లేదా) 60.47 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు 'శ్రీ సాయి సన్నిధి' అపార్ట్‌మెంట్ నందు మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 201కి చెందిన 3 బెడ్ రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు మరియు శూన్యాకాశము, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము మరియు లిఫ్ట్, **దక్షిణం :** శూన్యాకాశము. **పైన తెలిపిన నాలుగు సరిహద్దుల మధ్య 1565 చ॥అ॥లు (ఫ్లింత్ ఏరియా అనగా 1252 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా మరియు 313 చ॥అ॥ల కామన్ ఏరియా స్టిల్ట్ ఏరియా నందు పార్కింగ్ ఏరియాతో సహా) దానికి చెందిన హక్కులు కామన్ హక్కులు మరియు కామన్ దారితో సహా. సేల్ డీడ్ నెం. 4047/2016**

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు అనగా చిరునామాలోని నెం. 1కి చెందిన వారు **హెచ్.ఎల్.జి.ఇ.ఎన్. లోన్ క్రింద మా కొరిటిపాడు బ్రాంచి, గుంటూరు** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 29-06-2024 న నిరర్థక ఆస్తిగా (NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

3) **SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.**

తేది : 03-07-2024 **సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి.. జూనియర్ డివిజన్
ఓఎస్ నెం. 202/2023

బిట్వీన్:-
చాగర్లమూడి వెంకట సుబ్బయ్య.. వాది
V/S
గుంటూరు నాగేశ్వరరావు... ప్రతివాది

ఈ దావాలో పరిహారం నిమిత్తం నీ మీద దావా దాఖలు చేసి ఉండడం మీరు శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను సమన్లు తీసు కోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది. 19-08-2024వ తేదీన ఉదయం 10.30 ని.లకు శ్రీ కోర్టు వారు ఎదుట మీరు స్వయంగా కానీ లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా 19-08-2024

ఇట్లు
త్రిపురం రామకృష్ణ,
అడ్వకేట్ అండ్ నోటరీ
చిలకలూరిపేట.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1080/ 2019

Between:
State Bank Of India, RACPC, Guntur, Rep.by it's Manager-Recovery ....Plaintiff
And
Bandla John Rohan ..... Defendant
To.
Bandla John Rohan, S/o.Christopher, R/o.#42-9-424, Near Elementary School, Mangaladas Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:02-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:02-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:674/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by it's Chief Manager ....Plaintiff
And
Dhupati Pratap........ Defendant
To.
Dhupati Pratap, S/o.Adham, R/o. # 7-6-1058,1/4,Vengalarao Nagar,Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:03-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీకోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:638/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur, Rep.by it's Chief Manager ....Plaintiff
And
Shaik Ameer Basha ..... Defendant
To.
Shaik Ameer Basha,S/o.Mohammad Kasim,R/o. #17-2-3/49,1 st line Bhgatsingh Nagar, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
ఆదివారం 18 ఆగస్టు 2024

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీ కుమారి

ఓటర్ నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-మంగళగిరి

2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొనుటకు ఇంటింటి సర్వే కార్యక్రమం జరుగుతుందని మంగళగిరి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ఎ.లక్ష్మీ కుమారి తెలిపారు. శనివారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కొత్తగా ఓటు నమోదుకు ఫారం-6, ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతర అభ్యంతరాలు గాని ఆక్షేపణలు గానీ ఉంటే ఫారం -7 తో తెలియజేయాలని కోరారు. ఈ నెల 20 నుండి అక్టోబర్ 18 తేదీ వరకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు ఎన్నింటికి వచ్చి సర్వే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మునగాల మల్లేశ్వరరావు, గోవాడ దుర్గారావు, కే రాకేష్ జి.సతీష్, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒ-1శ్రీనివాసరావును సత్కరిస్తున్న రఘురాం. రమేష్ బాబు తదితరులు

నూతన ఎంఇఒ-1 శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

. **ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్**

పెదనందిపాడు మండల నూతన విద్యాశాఖాధికారి 1 గా శనివారం పాలపర్రు శ్రీ నారసింహ ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ముద్దన శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోనసిమ జిల్లాలో పిడిగా పనిచేస్తున్న పాలపర్రు వాస్తవ్యలు జంపని రఘురాం దంపతులు, పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్ట్ కమిటీ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు, సభ్యులు చుక్కా యానాదులు,నూతన మండల విద్యాశాఖ అది .కారి శ్రీనివాసరావును శాలువాతో సత్కరించారు. అనం తరం ఎంఇఒ శ్రీనివాసరావు, అన్నపర్రు పెదనందిపాడు జడ్పీ పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు.

ఎఐటియుసి జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి

విశాఖపట్నంలో సెప్టెంబర్ 1,2,3 తేదీల్లో జరగనున్న ఎఐటియుసి జాతీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి శాశ్వత ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారని వారు మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులు కాలరాస్తున్నారని, ప్రభుత్వ రంగం కూనారిల్లి ప్రవేట్ రంగం రాజ్యమేలుతోందని అన్నారు. మూడో తేదీన జరిగే భారీ కార్మిక ప్రదర్శనలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఎయిమ్స్ ఆటో స్టాండ్ (ఎఐటియుసి) అధ్యక్షుడు కంచర్ల రవి, కాకర్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఇబ్బంది లేకుండా సేవలు

జిజిహెచ్ సూపరింటెండెంట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో జూడాలు సమ్మె చేస్తున్నప్పటికీ రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. జూడాలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో శనివారం అత్యవవసర చికిత్స విభాగాన్ని ఆయన పరిశీలించారు. పలు వార్డులను తనిఖీ చేశారు. రోగుల వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సీనియర్ వైద్యులను నియమించినట్లు ఆయన చెప్పారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ విభాగాధిపతులతో అత్యవసరంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసినట్లు చెప్పారు. సీనియర్ వైద్యులను ఓపి లో కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలను యధాతథంగా జరుగుతున్నాయని అన్నారు. సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అని స్టెంట్ ప్రొఫెసర్లు , ఆర్ఎంఒ లను అందుబాటులో ఉంటారని అయన చెప్పారు. ఆసుపత్రి లో పని చేసేందుకు వైద్యులను పంపించాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి లేఖను పంపించగా పది మంది వైద్యులను పంపించారని మెడికల్ కళాశాల నుంచి మరో 60 మంది వైద్యులు పని చేసేందుకు పంపించారని ఆయన అన్నారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అత్యవసర చికిత్స కేంద్రం లో ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. నోటీసు బోర్డు లో ఎవరెవరు వైద్యులు పని చేస్తున్నారో వారి పేర్లను ఏర్పాటు చేయాలనీ అయన సూచించారు. ప్రతి చోట వైద్యులు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని అయన చెప్పారు. అదేవిధంగా చలపతి కళాశాల నుంచి 60 మంది, కేర్ డెంటల్ కళాశాల నుంచి 15 మంది, హిందూ కళాశాల నుంచి పది మంది విద్యార్థినులు వైద్య సేవల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

వైద్యుల కొరత లేకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నామని, ఆసుపత్రి లో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని ఎవరు కూడా భయందోళన చెందాల్సిన అవసరం లేదని అయన స్పష్టం చేశారు. వైద్యులకు రక్షణ కల్పించేందుకు పోలీస్ ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు చెప్పారు. అదేవిధంగా పెట్రోలింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా కోరినట్లు వివరించారు.

వయనాడ్ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా స్థానిక ఎన్వీఆర్ పాఠశాల విద్యార్థులు విరాళాలు సేకరించారు. తొలుత ర్యాలీని ఎంఇఒలు ఎం.లక్ష్మీనారాయణ, వి.జయంతి బాబు ప్రారంభిం చారు. వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి, 'చేయిచేయి కలుపుదాం. వరద బాధితులను ఆదుకుందాం' అని ఎన్‌సిసి విద్యార్థులు నినాదాలు చేశారు.

విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ, వి.జయంతి బాబు

విద్యార్థులు సేక రించిన విరాళాలు మొత్తం రూ.15 వేలు కలెక్టర్ కు అంద జేయనున్నట్లు ఎన్ సిసి అధికారులు పులి భాస్కర్, స్వామి, నాగిరెడ్డి తెలిపారు.

సీనియర్ సిటిజన్లకు యూనియన్ బ్యాంక్ అధిక వడ్డీరేట్లు

ప్రజాశక్తి-గుంటూరు

సీనియర్ సిటిజన్లకు డిపాజిట్లపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధిక వడ్డీ రేట్లు ఇస్తున్నట్లు బ్యాంకు రీజనల్ హెడ్ ఎస్.జవహర్ తెలిపారు. శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సభలో ఉద్యోగ విరమణ చేసిన పలువురు పెన్షనర్లను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్, సూపర్ సీనియర్ సిటిజన్స్‌కు డిపాజిట్లు మీద ఇస్తున్న అధిక వడ్డీ రేట్ల గురించి చెబుతూ 333 డిపాజిట్ స్కీమ్‌లో సీనియర్ సిటిజన్స్‌కి 7.90శాతం వడ్డీ, సూపర్ సీనియర్ సిటిజన్స్‌కి 8.15 శాతం వడ్డీ చెల్లిస్తున్నట్టు చెప్పారు. బ్యాంకు పురోభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఆత్మీయ సమావేశాన్ని పెన్షనర్లతో కలిసి ప్రారంభిస్తున్న జవహర్

కేన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే రోగి ప్రాణాలు కాపాడవచ్చు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కేన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే రోగి ప్రాణాలను కాపాడవచ్చునని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి అన్నారు. ఈ సందర్భంగా ఆయన కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఈ నెల 27, 28 తేదీలలో జరగనున్న అడ్వాన్స్ కేన్సర్‌ను గుర్తించడానికి ఆధునిక టెక్నాలజీని ఏవిధంగా ఉపయోగించాలనే విషయంపై ఆయన మాట్లాడారు. జాతీయ స్థాయి ట్రెండ్స్ ఇన్ ఎపిజెనెటిక్స్ క్యాన్సర్ డయాగ్నోసిస్ మరియు థెరఫి అనే పేరుతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించనున్న జాతీయ సదస్సు పోస్టర్ ను ఆయన శనివారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో కేన్సర్ ను ఎలా ముందుగానే గుర్తించాలి అనే అంశంతో పాటు క్యాన్సర్ కణాలు మానవ శరీరంలోకి ప్రవేశించిన అనంతరం ఏవిధంగా జన్యుపరమైన మార్పులు చెందుతాయి, ఆహార నియమాలలో మార్పుల వలన, జీవన శైలిలో చోటు చేసుకుంటున్న మార్పుల వలన మనిషిలో ఉండే జీవ కణాలు ఏవిధంగా మార్పులకు గురవుతున్నాయి అనే అంశాలను ఈ సదస్సులో వివరిస్తారని తెలిపారు. ప్రో చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు మాట్లాడుతూ కేన్సర్ ను ముందుగానే ఆధునిక టెక్నాలజీని ఏవిధంగా గుర్తించడానికి కృత్రిమ మేధస్సును, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీ ద్వారా ఎలా ఉపయోగించాలనే తదితర అంశాలపైన ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కేన్సర్ నిపుణులు యువ శాస్త్రవేత్తలకు, మెడికల్ విద్యార్థులకు, బయో టెక్నాలజీ విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు పలురకాల పరిశోధనా పత్రాలను ప్రచురిస్తారని అన్నారు. సదస్సుకు బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ గా, కోటేశ్వరరెడ్డి, జ్ఞాన శేఖరన్ లు కోశాధికారులుగా వ్యవ హరిస్తున్నారు. కార్య క్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.జానకిరామయ్య, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, అకడమిక్స్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్ పాల్గొన్నారు.

అడ్వాన్స్ కేన్సర్‌పై కెఎల్ యులో జాతీయ సదస్సుపోస్టర్ ను విడుదల చేస్తున్న చిత్రం

మాట్లాడుతున్న సమగ్ర శిక్షణ ఎపిసి విజయలక్ష్మి

డిజిటల్ బోధనపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉర్దూ పాఠశాలల సముదాయ శిక్షణ కార్యక్రమాన్ని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ బోధన పట్ల ఉపాధ్యాయులు మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. గుంటూరు ఉర్దూ పాఠశాలల ఉపతనికీ అధికారి ఎండి. ఖాసిం మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినూత్నంగా, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిద్దిక్, సెక్రెటరీ షాజహాన్, సమగ్ర శిక్ష ఏఎస్ఒ జయశంకర్, సిఆర్‌పి కీర్తి పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ పరిశీలన

ప్రజాశక్తి-దుగ్గిరాల

వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ డి డిఎ ఎం.జగ్గారావు శని వారం మండలంలోని శృంగారపురం పేరుకల పూడి, ఈమనిలో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో ఈ క్రాప్ బుకింగ్ ఎలా నిర్వహిస్తు న్నారు తెలుసు కున్నారు. అనం తరం ఈక్రాప్ యాప్ పని విధానాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కార్య కమంలో మండల వ్యవసాయ అధికారి పి.శిరీష పాల్గొన్నారు.

21న భారత్ బంద్ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలి

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక తెనాలి డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహిస్తున్న భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రముఖ న్యాయవాది పి.విద్యాసాగర్ పిలుపునిచ్చారు. డివిజన్ జేఏసీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు.సమావేశంలో నాయకులు యంగ్రపాటి అశోక్, బేతాళ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరి పునాది విత్తనాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-చేబ్రోలు

జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వేజెండ్లలో రైతులకు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాస నాయక్ తెలిపారు. గ్రామ విత్తన పథకం,వరిసాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి రైతులలో అవగాహన పెంచేందుకు వారితో చర్చించారు. రైతులే పొలాల్లో పునాది విత్తనాలు వేసి, సర్టిఫైడ్ విత్తన ఉత్పత్తి చేయటం శ్రేయస్కరమని అన్నారు.

విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి- చేబ్రోలు

నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న, 2023 - 24 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన బాలికలకు స్థానిక కెనరా బ్యాంక్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్‌ల కింద రూ. 24, 000 పేద వెనుకబడిన వర్గాల ఎస్సీ ఎస్టీ లకు బహుమతిగా అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. ఏడుకొండలు తెలిపారు.

గుంటూరులో నిరసన ప్రదర్శనలో డాక్టర్ లలిత తదితరులు

మంగళగిరిలో నిరసన ప్రదర్శన

జిజిహెచ్ వద్ద ధర్నా చేస్తున్న వైద్యులు

వైద్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కోల్‌కత్తాలోని ఆర్జికర్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థిని పై జరిగిన హత్యాచారానికి నిరసనగా గుంటూరులో శనివారం నిర్వహించిన భారీ శాంతియుత ర్యాలీలో వైద్యులు కదం తొక్కారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్, జూనియర్ డాక్టర్ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి చేపట్టిన ర్యాలీలో ఐఎంఎ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు (ఎలక్ట్) డాక్టర్ నందకిషోర్, గుంటూరు బ్రాంచ్ మహిళ అధ్యక్షులు డాక్టర్ హరిత, లలిత హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.విజయ పాల్గొన్నారు. స్థానిక లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ సర్కిల్ నుంచి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో తమ ప్రాణా లను పణంగా పెట్టాల్సిన దుస్థితి ఏర్పడుతో ందని ఆందోళన వ్యక్తం చేశారు. తమను దేవుళ్లుగా చూడాల్సిన అవసరం లేదని కనీసం సాటి మనుషులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పోలీసుల సంఖ్యను పెద్ద ఎత్తున పెంచాలన్నారు. ప్రధానంగా మహిళ వైద్యులపై అకృత్యాలను అరికట్టడానికి ప్రభుత్వా లు కఠిన చట్టాలను రూపొందించి పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంత రం జిజిహెచ్‌లో జూనియర్ డాక్టర్ల దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. దీక్షకు రైతుకూలీ సంఘం, ఎఐవైఎఫ్, గవర్నమెంట్ నర్సుల సంఘం మద్దతు పలికాయి. డాక్టర్లు వి.మహేష్, బి.సాయికృష్ణ, విశ్వేశ్వరరావు, జి.బాబురావు పద్మాజ, రాధికారాణి, కె.లావణ్య, టి.సేవాకుమార్, ఎస్.ఉదయశంకర్, జూడాల సంఘం ప్రతినిధులు శ్రీనివాస్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో జూనియర్ డాక్టర్ల సమ్మెకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ వైద్యులు మద్దతు తెలిపారు. అసోసియేషన్ గుంటూరు యూనిట్ ఆధ్వర్యంలో జిజిహెచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించి, వైద్యుల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యులు పనిచేసే చోట్ల పోలీసులను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సెక్రెటరీ సుబ్బారావు, ట్రెజరర్ నాగేశ్వరరావు, కేంద్ర సెక్రెటరీ డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

స్థానిక సుందరయ్య నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఐద్వా నగర అధ్యక్షులు రమణ మాట్లాడుతూ నిర్భయ చట్టాలు తెచ్చామని పాలకులు చెబుతున్నా ఇటువంటి దారుణాలు మాత్రం ఆగట్లేదన్నారు. దేశంలో మహిళలు, పిల్లలపై ఇప్పుడు వైద్యురాలిపై కూడా అత్యాచారం, హత్యలు జరుగుతున్నాయన్నారు. వైద్యురాలిపై ఇంతటి అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. నాయకులు పద్మ, ఖాజాబి, సుకన్య, నూర్జహాన్, సల్మా పర్వీన్, రూప, లత, నవీన, సునీత పాల్గొన్నారు.

వైద్యులు వైద్య సేవల నిలుపుదల కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్స్ యూనియన్ మద్దతు తెలిపింది. యూనియన్ జిల్లా కార్యదర్శి సలీం, నాయకులు సిహెచ్.ఫణికుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణంలో ఎన్నారై వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన ర్యాలీ చేశారు. ఎన్నారై హాస్పటల్ నుండి గౌతమ్ బుద్ధ రోడ్డు, ఆటోనగర్, పాత బస్టాండు, అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. తిరిగి గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా ర్యాలీ కొనసాగింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిపివేశారు. నిరసనకు ప్రజారోగ్య వేదిక మంగళగిరి రీజియన్ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య రంగానికి రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వాలు చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని ఐఎంఎ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది.

సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు వినతిపత్రం ఇచ్చారు. డాక్టర్లు పవని ప్రియాంక, జీవనలత, ఉదయ భాస్కర్, ఉమామహేశ్వరరావు, అనిల్ కుమార్, శేషగిరిరావు, పురుషోత్తమరావు, జై.కోటి నాగయ్య, దక్షిణామూర్తి, శ్యాంప్రసాద్, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులు వర్సిటీలోని అబ్దుల్ కలాం విగ్రహం నుండి ప్రధాన ముఖ ద్వారం వరకు నిరసన ప్రదర్శన చేశారు. టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బి.హేమంత్ మాట్లాడారు. శ్రీధర్, రాజేష్, కె.అభిషేక్, అఖిల్, ప్రీతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చేబ్రోలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు. వైద్యాధికారి అబ్రహం లింకన్, శైలజ మాట్లాడారు.

ప్రజాశక్తి - పొన్నూరు

ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది

పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, ఫ్లెక్సీలు, ప్లకార్డులు చేబుని నిరసన వ్యక్తం చేశారు. పైశాచికంగా హత్య చేసిన మగాలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐలాండ్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. డాక్టర్లు షేక్ రేష్మ, ఫిరోజ్ ఖాన్, శ్రీకష్ణ, ప్రియ, తేజ, హరికృష్ణ, క్రాంతి, వైద్యారోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. పట్టణం, మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు వైద్యశాలలో కొన్ని గంటలపాటు వైద్య సేవలను నిలిపివేశారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిరసన తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ అనిరుద్ మాట్లాడారు. డాక్టర్ ఎస్‌కె సిద్ధిక్, డాక్టర్ నరేష్, మేడికొండూరు మండలం ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక సిహచ్‌సి, పిహెచ్‌సి వైద్యులు వైద్యారోగ్య సిబ్బంది బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. సిహెచ్‌పి డిడిఒ అఖిల్ మాట్లాడారు. తొలుత స్థానిక జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు.

మాచర్ల మున్సిపల్ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ చైర్మన్ పదవికి చైర్మన్ మాచర్ల చినఏసోబు శనివారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో టౌన్‌ప్లానింగ్ అధికారి నాగేశ్వరరావుకు అందజేశారు. చినఏసోబు వెంట వైస్ చైర్మన్ పోలూరి నరసింహరావు, టిడిపి నాయకులు గట్ల కోటిరెడ్డి ఉన్నారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు మాచర్ల చినఏసోబు ప్రకటించారు. మాచర్ల చినఏసోబుతోపాటు పోలూరి నరసింహరావు త్వరలో టిడిపిలో చేరతారని తెలిసింది. మాచర్ల మున్సిపాల్టీలో మొత్తం 31 కౌన్సిలర్లు ఉండగా గత మున్సిపల్ స్థానిక ఎన్నికల్లో మొత్తం వైసిపి అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి ఓడిపోయి కూటమి అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. పలువురు కౌన్సిలర్లు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఇప్పటికే 17 మంది టిడిపిలో చేరగా వీరిలో తొలిగా చేరిన వారిని నూతన చైర్మన్‌గా ఈసారి జరిగే కౌన్సిల్ సమావేశంలో ఎన్నుకుంటారని సమాచారం.

ఉద్యోగుల బదిలీలకు పచ్చజెండా

వీక్షణం

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చారు. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీలు జరగనున్నాయి. పాత జిల్లా కేంద్రంలోని కలెక్టర్లు మొత్తం బదిలీల ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. ఈమేరకు శనివారం ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రభుత్వ యంత్రాంగంపై ఎమ్మెల్యేలు పట్టు సాధించేందుకు ఈ బదిలీలకు అవకాశం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల్లో తమకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని, వైసిపికి పూర్తి స్థాయిలో అనుకూలంగా పనిచేసిన వారికి ప్రస్తుతం జరిగే బదిలీల్లో స్థానం చలనం తప్పదంటున్నారు. మొత్తం 15 శాఖల్లో బదిలీలకు అనుమతిచ్చింది. ఆగస్టు 19 నుంచి 31 వరకు బదిలీలకు అవకాశం ఇస్తూ నిషేధాన్ని తాతాలికంగా నిలిపివేసింది. తిరిగి సెప్టెంబరు 1వ తేదీ నుంచి బదిలీలపై నిషేధం అమలులోకి వస్తుంది. ఈ బదిలీల్లో ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వలేదు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖలకు మాత్రమే అవకాశం ఇచ్చినట్టు ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఎక్సైజ్ శాఖలో మాత్రం వచ్చేనెల 5 నుంచి 15 వరకు బదిలీకి అవకాశం ఇచ్చారు.

ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి బదిలీ తప్పనిసరి చేశారు. జులై 31 నాటికి ఒకే ప్రాంతంలో ఐదేళ్లు పనిచేస్తే బదిలీకి దరఖాస్తు చేయవచ్చు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కూడా బదిలీల్లో అవకాశం ఇచ్చారు. జిల్లా మొత్తం మీద మొత్తం 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పని చేస్తున్నారు.వీరిలో ఉపాధ్యాయులను మినహాయిస్తే దాదాపు 24 వేల మంది ప్రభుత్వ ఉద్యోగుల్లో ఒకే ప్రదేశంలో ఐదేళ్లు దాటిన వారంతా దాదాపు 8 వేల మంది ఉంటారని అంచనా వేస్తున్నారు. అయితే సచివాలయాల ఉద్యోగుల్లో ఐదేళ్లు దాటిన వారు ఎవ్వరూ లేరు. అయితే విజ్ఞప్తి మేరకు బదిలీ కోరుకునే వారికి ఒక్క ఏడాది కంటే తక్కువ సర్వీసున్నా సరిపోతోంది. వీరికి బదిలీ సందర్భంగా తగిన అలవెన్సులు ఇవ్వకుండా ఉండేందుకు విజ్ఞప్తి మేరకు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్ మెంట్, మునిసిపల్ పరిపాలన, గ్రామ, వార్డు సచివాలయాలు, పౌరసరఫరాల శాఖ, మైనింగ్, జియాలజీ, అన్ని ఇంజినీరింగ్ శాఖలు, దేవాదాయ, రవాణ, పరిశ్రమలు, విద్యుత్, స్టాంప్సు, రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్సు జిఎస్‌టి తదితర విభాగాలున్నాయి. గత ప్రభుత్వంలో వైసిపి ప్రభుత్వానికి అంటకాగి టిడిపిని ఇబ్బంది పెట్టిన వారికి ఈ సారి స్థాన చలనం తప్పదంటున్నారు.

ఉద్యోగులు తమను కలిసే విధంగా ఎమ్మెల్యేల సిఫార్సులతోనే బదిలీలు చేయాలని పరోక్షంగా ప్రభుత్వ పెద్దలు సూచించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కీలకమైన రెవెన్యూశాఖలో ఎక్కువ మంది అవినీతి ఆరోపణలు, భూవివాదాల నేపథ్యంలో ఈనెల 16 నుంచి జరగాల్సిన రెవెన్యూ సదస్సులనూ ప్రభుత్వం వాయిదా వేసింది. రెవెన్యూ వివాదాల పరిష్కారం కోసం ఉద్దేశించిన అంశాలను ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల సమక్షంలోనే పరిష్కరించడం సాధ్యం కాదని పలువురు నేతలు సూచించడం వల్ల ప్రభుత్వం ఈ సదస్సులను వాయిదా వేసి ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ముందుకు తెచ్చింది. వాస్తవంగా ఇప్పటికే విద్యా సంస్థల అన్ని ప్రారంభం అయి పిల్లలందరూ ఆయా సంస్థల్లో చేరిపోయారు. ఈ దశలో బదిలీలు జరగడం తమకు ఇబ్బందేనని ఉద్యోగులు వాపోతున్నారు. జూన్ 30లోగానే బదిలీల ప్రక్రియ ముగిసే విధంగా నిర్ణయం తీసుకుంటే బాగుండేదని సెప్టెంబరులో బదిలీ ఉత్తర్వులు అందుకోవడం వల్ల కుటుంబపరంగా ఇబ్బందేనని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడ్డారు.

(ఎ.వి.డి.శర్మ)